

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
సోమవారం | 30 జూన్ 2025
పేజీలు 8


# మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుందాం

- తంబళ్లపల్లె స్థానిక సంస్థల గెలుపే లక్ష్యం"
- "నూతన కార్యవర్గానికి దశా దిశా"
- "అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళతాం"
- దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**ములకలచెరువు,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నాయకుల సహకారంతో 300 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు వేగవంతం తో పాటు సూపర్ సిక్స్ అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం సఫలం అయిందని ఇదే అభివృద్ధి మంత్రంతో నూతన పార్టీ కమిటీ సభ్యుల సహకారంతో రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మిగతా 2లో



# సరైనోడు కే ఇంచార్జ్



-రాజంపేట ఇన్చార్జ్‌పై రేపో మాపో ప్రకటన

ఎన్నో రోజులుగా రాజంపేట నియోజక వర్గ కార్యకర్తలను పట్టిపీడిస్తున్న నియోజక వర్గ ఇన్చార్జి సమస్యకు అతి త్వరలో పరిష్కారం లభించబోతుందని విశ్వసనీయ సమాచారం. టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడు అన్నివిధాల ఆలోచించి విధేయతకే పట్టం కట్టేందుకు మొగ్గు చూపినట్లు సమాచారం. ఇప్పటికే ఇన్చార్జి విషయంపై అనేక విధాలుగా ఆలోచించి ఇంకా వేచి చూస్తే జరిగే పరిణామాలు తీవ్ర అవుతావని ఉద్దేశంతో అతి త్వరలోనే రాజంపేట ఇన్చార్జి ప్రకటన రాబోతుందని సమాచారం.

-విధేయతకే పట్టం కట్టే అవకాశం,,,

-ఇప్పటికే పూర్తయిన కసరత్తు,,,

-రాజంపేటపై అధినేత నిర్ణయం ఫిక్స్,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పదవి సరైనోడు కే వరించనున్నదని సమాచారం అందుతుంది. పార్టీ విధేయత, విశ్వసనీయత, కార్యకర్తలకు అందుబాటులో ఉండడం, అలాగే పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తికే రాజంపేట ఇన్చార్జి పదవి ఇచ్చేందుకు అధినేత సిద్ధమయ్యారని, రేపో మా పో అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశాలు కూడా ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వ్యక్తులతో పాటు, ఆర్థికంగా, సామాజికంగా, పార్టీ పరంగా , నిబద్ధతతో పనిచేసే నాయకునికే రాజంపేట పగ్గాలు అప్పచెప్పేందుకు పార్టీ సిద్ధమైంది. ఇప్పటికే అన్ని విధాలుగా సర్వే నిర్వహించి, ఎవరైతే పార్టీకోసం నిరంతరం కష్టపడుతున్నారు, రాజంపేటలో కార్యకర్తలకు అండగా ఉంటున్నారు, రాజంపేటలో టిడిపి బలోపేతానికి కృషి స్తున్నారు, పార్టీ కార్యక్రమాలు, పార్టీ మిగతా 2లో

# మొహం చాటేసిన నైరుతి రుతుపవనాలు

- ఖరీఫ్ సీజన్ సజావుగా ముందుకు సాగేదెలా..!
- అదును దాటిపోతుండడంతో అన్నదాతల ఆందోళన

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఈ ఏడాది రాయలసీమ జిల్లాల్లో ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఖరీఫ్ సీజన్ ముందుకు సాగేదెలాగో రైతులకు అర్థం కావడం లేదు.మరీ ముఖ్యంగా అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి,మదనపల్లి నియోజక వర్గాలలో నైరుతి పూర్తిగా మొహం చాటేసింది.ఈ ప్రాంతాల్లో అతి ప్రధాన పంట అయిన వేరుశనగ సాగుకు రైతులు పొలాలు దుక్కులు చేసుకొని,విత్తనాలతోపాటు సర్వం సిద్ధం చేసుకున్నారు. అయితే ఇప్పటికే వేరుశనగ సాగు చేయాల్సి ఉండగా సకాలంలో వర్షాలు కురవకపోవడంతో అదును దాటిపోతుంది.దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నైరుతి రుతుపవనాలు ముందుగా ప్రవేశించినప్పటికీ వర్షాలు సమృద్ధిగా కురవకపోవ డంతో భూగర్భ జలాల సైతం వృద్ధి చెందలేదు,రైతులు వేలాది రూపాయలు ఖర్చు చేసి దుక్కులు చేయడంతోపాటు వేరుశనగ విత్తనాలను కొనుగోలు చేయనుకున్నారు.వేరుశనగతోపాటు వరి,టమోటో, మొక్కజొన్న, కాయగూర పంటలు సాగు చేసుకునేందుకు వరుణుడి కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు.సర్వసాధారణంగా జూన్ మొదటి వారంలో పంటల సాగుచేస్తే దిగుబడి అధికంగా వస్తుందని రైతులకు నమ్మకం.అయితే జూన్ మాసం పూర్తి అయినప్పటికీ పంటలు సాగుచేయలేక పోయామని రైతులు వాపోతున్నారు.ప్రతి ఏడాది రైతులు వేలాది ఎకరాల్లో వేరుశనగ, టమోటా,వరిపంటలను సాగు చేస్తుంటారు. వర్షాలు సకాలంలో కురవకపోవడం, తెగుళ్లు,పంట దిగుబడి తగ్గడం,ఎరువులు, పురుగుమందుల ధరలు అమాంతం పెరగడం తదితర సమస్యలతో రైతున్నలు తీవ్రంగా నష్టపోతున్నారు.వ్యవసాయ అధికారులు,రైతు సేవా కేంద్రాల సిబ్బంది పంటల సాగుపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన మిగతా 2లో



# అనుమతులు నిల్.. లేఅవుట్ ఫుల్..

- -కోట్ల విలువ చేసే లే అవుట్లు
- -పంచాయతీ అనుమతి లేకుండానే లే అవుట్లు
- -నోటీసు ఇచ్చిన బేఖాతరు చేస్తున్న రియల్టర్.
- -అధికార పార్టీ నాయకుల అండదండలతో ముందుకు
- -అందరిదీ అదే తంతు,,,
- -హెచ్చరిక బోర్డు పెట్టేందుకు అధికారుల వెనకడుగు.
- కొన్న వారి పరిస్థితి ఏమిటో.. సెంటు సుమారు లక్షల్లో..

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మరియు నాగిరెడ్డి పల్లి పంచాయతీలలో అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా రియాల్టర్ లు ప్లాటు వేసి అమ్మకానికి పెట్టారు. కడప రేణిగుంట జాతీయ రహదారి అనుకొని ఉన్న స్థలాలు లక్షల రూపాయలు సెంటు లెక్కన అమ్ముతున్నారు. ఎక్కడైనా మామూలుగా వెంచర్ వేయా లంటే రెవెన్యూ , పంచాయతీ నుండి అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి. కానీ నందలూరు మండలం లో అలా జరగడం లేదు. పంచా యతీ అనుమతి మాకు అవస రం లేదు.. మేము తీసుకో ము.. ఏమి ఔతుంది అని ఎదురు ప్రశ్నలు మిగతా 2లో



జాతీయ రహదారిపై వేసిన వెంచర్



## మొహం చాటేసిన నైరుతి రుతుపవనాలు



**(మొదటి పేజీ తరువాయి)** కల్పిస్తున్నారు.వర్షపాతం తక్కువగా నమోదయినప్పుడు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచిస్తున్నారు.ప్రస్తుతం ఏపీలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తోంది. సబ్సిడీతో ఎరువులు,పురుగు మందులు,వ్యవసాయ పరికరాలను అందజేస్తోంది.అన్నదాత సుఖీభవ పథకం కింద పంట పెట్టుబడి సాయం కొరకు ప్రతిఏటా రైతులకు రూ.20 వేలు అందజేస్తోంది. ఇది రైతులకు కొంత ఉపశమనం కలిగిస్తున్నప్పటికీ, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పంటల నష్టపోయినప్పుడు,ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు సత్వర ఆర్థిక సాయం ప్రకటించి బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.దేశానికి వెన్నెముకగా పేర్కొంటున్న అన్నదాతలకు అందరూ అండగా నిలవాలని,ఆర్థికంగా భరోసానివ్వాలని అప్పుడే భారతదేశం,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనిస్తాయని వ్యవసాయని నిపుణులు పేర్కొంటున్నారు.

## దుక్కులు దున్నుకోని దిక్కులు చూస్తున్న రైతులు

**కేవి పల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని రైతులు తమ పొలాలను దున్నుకొని వర్షాలు పడకపోవడంతో దిక్కులు చూస్తున్నారు. వర్షాలు మే నెలలో ఎక్కువగా పడ్డాయి. అప్పట్లో ఎండలు కాన రాలేదు. వర్షాకాలం వలే ఉండేది. ఆ తరువాత వ్యవసాయ శాఖ వారు వేరుశెనగ కాయలను సకాలంలో సబ్సిడీ ధరలకు పంపిణీ చేశారు. రైతులు ఆ వేరుశనగ విత్తనాలను ఒలిచి శుద్ధి చేసి సిద్ధం చేసుకుని ఉన్నారు. వాతావరణ శాఖ వారు కూడా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విస్తారంగా వర్షాలు కురుస్తాయని నిర్ణీత కాలం కంటే వారం రోజు ముందుగానే నైరుతి రుతుపవనాలు వస్తాయని తెలిపింది. ఈ నియోజకవర్గంలో పీలేరు కలికిరి వాయల్పాడు గుర్రంకొండ కలకడ కేవీ పల్లి మండలాలు ఉన్నాయి. రైతులందరూ వర్షం పై ఆధారపడి ఉన్నారు. ఈ నియోజకవర్గంలో జలాశయాలు లేవు కె.వి.పల్లి మండలం జిల్లెల్ల మండల గ్రామ పంచాయతీ లో పింఛా ప్రాజెక్టు ఉన్నది. ఈ ప్రాజెక్టు లో ఉన్న నీరు కె.వి పల్లి ప్రాంత వాసులకు ఉపయోగపడడం లేదు. రాయచోటి నియోజకవర్గం లోని సుండుపల్లి మండలం ఉలవపాడు ప్రాంత రైతులకు ఉపయోగపడుతున్నాయి. ప్రతి మండలంలో సుమారు 20వేల నుండి 25 వేల ఎకరాల వరకు రైతులు వేరుశనగ పంటను వేస్తూ ఉంటారు. ఈ సంవత్సరం కూడా గింజలను వేయుటకు సిద్ధంగా ఉన్నారు అయితే వరుణ దేవుడు కరుణించ లేదు. ఈనెల 1వ తేదీ నుండి ఇంతవరకు వర్షాలు పడలేదు. అదును జూలై 15వ తేదీ వరకు మాత్రమే ఉన్నదని ఈ లోగా వర్షాలు పడకపోతే గింజలను వారపు సంతలలో అమ్ముకోవాల్సిన పరిస్థితి ఉంటుందని రైతులైన మేమందరం రోడ్డున పడాల్సి ఉంటుందని ,వడ్డీ వ్యాపారస్తులు నుండి డబ్బులు తెచ్చుకొని వేరుశెన కాయలు కొన్నామని ట్రాక్టర్లు భూమి దున్నుటకు గంటకు 1200 ఇచ్చి దుక్కులు చేసుకున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అనుమతులు నిల్.. లేఅవుట్ ఫుల్..

**(మొదటి పేజీ తరువాయి)**కురిపిస్తున్నారు వెంచర్ యజమానులు. వివరాల్లోనికి వెళితే ...

**కోట్ల విలువ చేసే లేఅవుట్లు..**

రేణిగుంట కడప జాతీయ రహదారి అనుకొని ఉన్న స్థలాలు లే అవుట్లు వేసి రియాల్టర్ర్ కోట్ల రూపాయలు లాభార్జన కు అమ్ముకుంటున్నారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యను అధికారులు ఏమి చేయలేని పరిస్థితి.

**పంచాయతీ అనుమతి లేకుండానే:** పంచాయతీ అనుమతులు తీసుకోలేదు. మరి ఆ వెంచర్ కి నీటి వసతులు, కరెంటు , పన్నులు వంటివి పంచాయతీ కల్పించాలి, అనుమతులు లేని వాటికి ఎలా కుదురుతుంది. కార్యదర్శి ఒకటికి రెండు సార్లు వారికి నోటీసు లు కూడా ఇచ్చిన వారు పెడచేవున్న పెట్టారని చెప్పడం విశేషం. అధికారుల ఆదేశాల కూడా పట్టించు కోవడం లేదు అంటే వారు ఎంతటి ఘటికులో అర్థం అవుతుంది.

**అధికార పార్టీ నాయకుల అండదండలతో**

ఈ వెంచర్ వేసిన వారికి అధికార పార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి అని అందువల్ల వారు అధికారులు ఇచ్చిన నోటీసులను బేఖాతరు చేస్తూ ముందుకు పోతున్నారు అని అన్నటున్నారు.

**ఒకరిని చూసి మరొకరు ఇదే తంతు:** జాతీయ రహదారి కి ఇరువైపులా ఒకరిని చూసి మరొకరు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ముందుకు పోతున్నారు. అనుమ తులు విషయంలో మాత్రం ఒకరిమీద మరొక చెప్పుకోవడం గమనార్హం .

**హెచ్చరిక బోర్డు పెట్టే ధైర్యం లేని అధికారులు**

అనుమతులు లేని రియల్ ఎస్టేట్ వెంచర్ల దగ్గర హెచ్చరిక బోర్డు పెట్టే ధైర్యం చేయలేని స్థితి లో పంచాయతీ కార్యదర్శి లు ఉన్నారు. మండలంలో ఎక్కడైనా వెంచర్ వేసిన దానికి అనుమతి తీసుకోవాలన్న విషయం అందరికి తెలిసిందే.. కానీ ప్రస్తుతం ఇక్కడా అధికార పార్టీ అండతో పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నోటీసులను సైతం లెక్కచేయకుండా వెంచర్ వేసి అమ్ముకోవడం కూడా



జరుగుతుంది. దీనిపై సంబంధించిన అధికారులు ఏటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

**కొన్న వారి పరిస్థితి ఏమిటో:**

సెంటు లక్షల రూపాయలు పోసి కొన్న వారికి అనుమతి లేని స్థలం లో ప్రభుత్వ నుండి పంచాయతీ నుండి ఇచ్చే నీటి వసతి, రోడ్లు, కరెంటు సరఫరా ఇవ్వడం కుదరదు అని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం దెబ్బకు మండల అధికారులు , పంచాయతీ కార్యదర్శులు ఏమితోచని స్థితి లో ఉన్నారు. అధికార పార్టీ నాయకుల తమ వారికి నోటీసు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే పంచాయతీ అనుమతి ద్వారా రావలసిన నిధుల నాయకుల అండదండలతో ఎగనామం పెట్టడానికి రెడీ అయిపోయారు.

**నాగిరెడ్డి పల్లి మరియు నందలూరు కార్యదర్శుల వివరణ కోరగా:**

మేము వెంచర్ వేసినట్లు మాకు సమాచారం రావడం తో మేము అప్పటి నుండి 3 సార్లు నోటీసు లు ఇవ్వడం జరిగింది అని, దానికి వారి నుండి ఏటువంటి సమాధానం రాలేదని తెలిపారు. ఎవరైనా %ఘ% వెంచర్ లో స్థలం కొనుగోలు చేస్తే దానికి పంచాయతీ నుండి ఏటువంటి సేవలు అందించే అవకాశం లేదని తెలిపారు.

## మనం చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుందాం





**(మొదటి పేజీ తరువాయి)**పని చేయనున్నట్లు తంబళ్ల పల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా అవినీతి, అరాచక, దౌర్జన్య పాలనలో అధికారులను, ప్రజలను భయభ్రాంతులను చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీలు, సర్పంచులు ఏకగ్రీవం చేసుకొన్నట్లు చెప్పారు. నేటి మా కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వానికి దక్కినట్లు చెప్పారు. గత ప్రభుత్వం ఇసుక మాఫియా చేస్తే మేము ఉచితంగా ఇస్తున్నామని మా ప్రభుత్వంలో చేపట్టే ప్రతి పని పారదర్శకంగా చేపట్టి ప్రజల మన్ననలు పొందినట్లు చెప్పుకొచ్చారు. నాడు జల జీవన్ మిషన్ పనులు పక్కదో పడితే నేడు మా పాలనలో జలజీవన్ మిషన్ పనులు శాశ్వతంగా చేపట్టి తాగునీటి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. నేడు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రజల సమస్య పరిష్కారానికి ప్రజామోదంతో ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. తంబళ్లపల్లె రైతాంగానికి హంద్రీనీవా ప్రాజెక్టు కాలవల మరమ్మతులు,నేడు ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, తాగునీటి నీటి సమస్యలు, కచ్చా రోడ్లు, పారిశుధ్యం మెరుగు, గోకులాల నిర్మాణం, జూనియర్ కాలేజీల మంజూరు, పెద్దేరు కాలవల మరమ్మత్తులు, ముదివేడు ప్రాజెక్ట్ నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, హార్సీ హిల్స్ అభివృద్ధికి నిధులు మంజూరు, కురబలకోట లో ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు తోపాటు అదనపు పెన్షన్లు, పక్కా గృహాలు మంజూరు చేయడంతో పాటు భవిష్యత్తులో నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పారిశ్రామిక కారిడార్ నిర్మాణం, హార్సీ హిల్స్ మరింత అభివృద్ధి, మల్లయ్య కొండ, పెద్దేరు ప్రాజెక్టు, చెన్నకేశవ స్వామి ఆలయాలు ప్రముఖ పర్యాటక కేంద్రాలు గా అభివృద్ధి,తంబళ్లపల్లె-ములకలచెరువు, తంబళ్లపల్లె-పెద్దమండెం డబుల్ రోడ్డు, కోసువారిపల్లి రోడ్డు మరమ్మతులు, శివపురం రోడ్డు, గెస్ట్ హౌస్ ల నిర్మాణం, చెరువుల మరమ్మతులు, మహిళలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లోని 6 మండలాలలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి నూతన కార్యవర్గం సహకారంతో పార్టీని పటిష్టం చేయడానికి అందరిని కలుపు కొని ముందుకు వెళ్లనున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందించి వారికి అండగా నిలబడతానన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లో జనసేన, బిజెపి నాయకుల పూర్తి సహకారంతో నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## సరైనోడు కే ఇంచార్జ్,,,

**(మొదటి పేజీ తరువాయి)**విధివిధానాలు, పార్టీ ఆదేశాలను పాటిస్తున్నారో వారికే రాజంపేట పగ్గాలు అప్పగిస్తున్నట్లు సమాచారం. ఇన్ని రోజులు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రకటన చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్న తెలుగు తమ్ముళ్లకు 2వ తేదీ నుండి రాజంపేట నియోజకవర్గం లో అధికారిక టిడిపి ఇంచార్జ ఆధ్వర్యంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం కొనసాగబోతుంది అని స్పష్టంగా తెలుస్తుంది,,,

**2 వ తేదీ నుండి ఇంటింటికి కూటమి ప్రభుత్వం,,,**

జూలై రెండవ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమం రాజంపేట ఇన్చార్జ ఆధ్వర్యంలో జరగబోతుందని పార్టీ నుండి స్పష్టమైన ఆదేశాలు వస్తున్నాయి.

కుటుంబ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పనితీరుపై ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను సేకరించి వారి అవసరాలను, సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అయితే ఇప్పటివరకు రాజంపేట నియోజకవర్గంలో ఎవరికి వారే వేరువేరుగా చేపడుతున్న కార్యక్రమాలకు ఇకపై అధికారిక ఇన్చా ర్జి ప్రకటన వస్తుండడంతో ఇకపై ఏ కార్యక్రమమైనా ఇన్చార్జ ఆధ్వర్యంలోనే నిర్వహించేందుకు పార్టీ స్పష్టమైన ఆదేశాలను జారీ చేయనుంది. మరి రాజంపేట టిడిపి బలోపేతానికి ,కార్యకర్తల ఐకమత్యానికి, వారి సమస్యలు తీర్చడానికి రాజంపేట టిడిపి ఇన్చార్జ్ కృషి చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఆ సరైనోడు ఎవరో త్వరలో అధిష్టానమే నిర్ణయిస్తుంది.

సూర్య
www.suryaa.com
సోమవారం
30 జూన్ 2025

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ చైర్మన్‌గా అందే వెంకటేష్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ చైర్మన్ గా అందె వెంకటేష్ నియమితులు అయ్యారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందే వెంకటేష్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన నేషనల్ చైర్మన్ తల్లూరి ప్రసన్న కుమార్ కు, అలాగే రాయలసీమ రిజనల్ చైర్మెన్ కుంటూరి హరిబాబు కు, అన్నమయ్య జిల్లా ఛైర్మన్ డేవిడ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు నాకు అవకాశం కల్పించినందుకు మా రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన వారికి అందుబాటులో ఉంటానని. అలాగే మానవ హక్కుల గురించి నియోజకవర్గ ప్రజలకు అవగాహన కల్పిస్తానని ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ చైర్మన్ అందే వెంకటేష్ తెలియజేశారు..

## వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ బియ్యం పంపిణీ చేసిన డీలర్లు

రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని 35 చౌక దుకాణాల పరిధిలోని వృద్ధులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే నిత్యవసరులను రేషన్ డీలర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై నెలకు సంబంధించి ముందుగానే పంపిణీ చేశారు . గత ప్రభుత్వంలో ఎం డి యు వాహనాల తో ఇంటింటికి రేషన్ సరుకులు సరఫరా చేయాలని ఆదేశాలు ఉన్న ఎం డి యు వాహనదారులు గ్రామాలలో ఒకచోట వాహనాన్ని నిలబెట్టి అక్కడి నుండే సరఫరా చేసేవారు. దీంతో వృద్ధులు దివ్యాంగులు ఆ వీధిలోకి వెళ్లి బియ్యం తెచ్చుకోవాలంటే తీవ్ర అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం ముందుగానే తమ ఇంటికి రేషన్ డీలర్లు బియ్యం తెచ్చి ఇస్తుండడంతో వృద్ధులు దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ పద్ధతి ఇలాగే కొనసాగితే మంచిదంటున్నారు.



## మదనపల్లి అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం సబబు కాదు

**- అభివృద్ధిని అడ్డుకోవడమే వామపక్షాల ప్రధాన అజెండా**
**- టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అభివృద్ధిని అడ్డుకోవడమే వామపక్ష పార్టీల అజెండా అని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆరోపించారు.ఆదివారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ పర్యటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు జాతీయ యోగ గురువు,పతంజలి సంస్థ నిర్వాహకులు రాందేవ్ బాబా అంతర్జాతీయ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఏపీ ప్రభుత్వానికి తెలియజేయగా అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సముఖత వ్యక్తం చేశారన్నారు.అయితే మదనపల్లి పట్టణంలోని వామపక్ష పార్టీ నేతలు,ఇతర పార్టీల నాయకులు దీనిపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.పతంజలి సంస్థ అంతర్జాతీయ వ్యాప్తంగా గుర్తింపు కలిగి ఉందని,రాందేవ్ బాబా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గడించారని అటువంటి వ్యక్తి ఇక్కడ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తే పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందడంతో పాటు ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు మెరుగ్గా వస్తాయని, అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ఇది దోహదపడుతుందన్నారు. మదనపల్లిలో మినీ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం హర్షిణీయమన్నారు. అంతేకానీ కూటమి ప్రభుత్వ స్వార్థం కోసం ఇది చేయలేదని ఆయన స్పష్టం చేశారు.అభివృద్ధి కోసం ఎవరికైనా భూములు కేటాయిస్తే వాటికి అడ్డంకులు సృష్టిస్తారని మళ్ళీవారే పరిశ్రమలు తీసుకురాలేదని, ఉపాధి అవకా శాలు కల్పించలేదని ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారన్నారు.ఇప్పటికైనా వామపక్షాలు ఇలాంటి విధానాలను పక్కనపెట్టి మదనపల్లి సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ముగ్గురు అంతర జిల్లా దొంగల ముఠా అరెస్ట్



**నందలూరు,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ సూచనల మేరకు, మీడియా సమావేశంలో రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి.రమణ దొంగతనానికి సంబంధించి వివరాలను వెల్లడించారు. ఖచ్చితమైన మరియు నమ్మకమైన సమాచారం మేరకు, పంచాయతీ దారులు మరియు నందలూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితో, నందలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం ముద్దాయిలు ఒకే కుటుంబానికి చెందిన, ఆవుల సంజీవు(60) ఆవుల ఈశ్వరమ్మ(50) ఆవుల ప్రమీల(23)లు వీరు ముగ్గురు నంబులపూలకుంట (ఎన్.పి.కుంట),శ్రీ సత్యసాయి జిల్లా కు చెందిన వీరు, బ్యాగులు పట్టుకొని ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా, నందలూరు ఎస్ఐ వి.మల్లికార్జున రెడ్డి , రాజంపేట రూరల్ సిఐ బి.వి. రమణ, సీసీఎస్ సిఐ, యం.చంద్రశేఖర్ , మరియు వారి సిబ్బంది ఆ ముగ్గురు వ్యక్తులను వెంబడించి పట్టుకొని తనిఖీ చేయగా, వారి వద్ద నుండి సుమారు 250 గ్రాముల (సుమారు పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- రూపాయలు విలువ) మరియు 14,000 రూపాయల నగదు స్వాదీన పరచుకోవడం జరిగింది. పై ముద్దాయిలు జనసమూహం ఉన్నచోట, బ్యాగ్ లు దొంగతనాలు చేసే అంతర జిల్లా దొంగల ముఠా. బస్టాండ్ లు రైల్వేస్టేషన్లు, ముఖ్యంగా మహిళలు ఉన్న చోట దొంగతనం చేస్తూ ఉంటారు. ఈ ముగ్గురి పై నందలూరులో 2 కేసులు కలవు.ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ఒక మహిళ దగ్గర ఉన్న బ్యాగ్ లో చిన్న బ్యాగ్ దొంగతనం, మరియు నందలూరు బస్టాండ్ లో ఒక మహిళ దగ్గర ఉన్న బ్యాగ్ లో చిన్న పర్స్ లో 14,000 రూపాయల నగదు దొంగలించారు. అవే కాకుండా వేంపల్లి, పులివెందుల, అనంతపురం 3 టౌన్, ఆళ్లగడ్డ టౌన్ మరియు నంద్యాల 1 టౌన్ లలో కూడా ఇదేవిదంగా దొంగతనాలు చేసినట్లు మా విచారణలో తేలిందని. వీరిపై 7 కేసులు నమోదు అయినట్లు సీఐ స్పష్టం చేశారు. వీరిని అరెస్టు చేసి నందలూరు పోలీసు స్టేషన్ %జతీ. చీశీ. 60/2025 U/S 303 (2) దీచీ% కేసులోని ముద్దాయిలుగా గుర్తించి, అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ ముద్దాయిలను అరెస్టు చేసి వారి నుండి సుమారు 250 గ్రాముల (పావు కేజీ) బంగారము (విలువ సుమారు 25,00,000/- లక్షల రూపాయలు విలువ) మరియు 14,000 రూపాయల క్యాష్ సీజ్ చేయడంలో ప్రతిభ కనబరిచిన నందలూరు యస్ఐ.వి.మల్లికార్జున రెడ్డి, మరియు నందలూరు సిబ్బందిని, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు. ఈ కేసులో ప్రతిభ కనబరచిన నందలూరు ఎస్ఐ మరియు వారి సిబ్బంది పేర్లను రివార్డ్ నిమిత్తం ఎస్పీ కి సిఫార్స్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.



## జిల్లా సమగ్రాభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలి

**- పతంజలికి అంగుళం భూమి కేటాయించిన పోరాటం తప్పదు**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** సిపిఐ అన్నమయ్య జిల్లా రెండవ మహాసభలు ఆహ్వాన సంఘం సమావేశం ఆదివారం స్థానిక ఎస్టియు కార్యాలయం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని,జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులు తెగిపోయిన నీటి ప్రాజెక్టును పూర్తి చేయాలని,కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైన్ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలని,నాలుగు దశాబ్దాలుగా పూర్తి చేయాలని,మదనపల్లి చిక్కిలి సమ్మర్ స్టోరేజ్ మరువ పనులు పూర్తి చేయాలని,మెడికల్ కళాశాలను ప్రభుత్వమే కొనసాగించాలని,కళాశాలకు అనుసంధానంగా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్న మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వంమే నడపాలని,బిటి కళాశాలను యునివర్సిటీగా ప్రకటించమని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి అనేక రకాల పద్ధతుల్లో తెలియజేశామని,ఈ అన్ని అంశాలను పక్కన బెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రాందేవ్ బాబా అనే ఒక కార్పొరేట్ యజమానికి హార్సిలీహిల్స్ ని అప్పగించి అక్కడ అంతర్జాతీయ యోగా కేంద్రం అభివృద్ధి చేస్తామని, యోగా వల్ల ప్రజల ఆరోగ్యం బాగుపడు తుందని, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చిలక పలుకులు పలుకు తున్నారన్నారు.రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఆదాని కంపెనీకి అప్పగిస్తు,యోగా పేరుతో రాందేవ్ బాబాకి పేదల ఊటీ హార్సిలీహిల్స్ భూములను అప్పగిస్తూ యోగా ప్రచారం కోసం యోగా మ్యాట్లు కోసం 300 కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి విజినరీ లీడర్ అని అన్నారు.త్రాగడానికి నీరే లేని ప్రాంతంలో ముఖ్యమంత్రి మినీ ఎయిర్పోర్ట్ కడతామనడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ ప్రాంతంలో వ్యవసాయంకు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక,టమోటాకు గిట్టుబాటు ధర లేక రైతులు పండించిన పంటను రొడ్లుపైన పోస్తుంటే ముఖ్యమంత్రికి కనపడలేదు కాని,రాందేవ్ బాబా కోసం మిని ఎయిర్పోర్ట్ కడతారంట ప్రభుత్వానికి ఈ ప్రాంతం పైన అంత చిత్తశుద్ధి ఉంటే మదనపల్లి ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు నెలకొల్పండే తప్ప రాందేవ్ బాబాకి హార్సిలీ హిల్స్ అప్పగిస్తామాం అంటే సిపిఐ ఆధ్వర్యంలో ఈ జిల్లా ప్రజానీకాన్ని సమీకరించి ప్రజా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,శాంతి సంఘీభావం రాష్ట్ర నాయకులు జివి శివకుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు,సహాయ కార్యదర్శి పి.మహేష్, కృష్ణప్ప,మనోహర్ రెడ్డి,సాంబశివ,సిద్ధిగాళ్ల శీను,సుమిత్రమ్మ, చిన్నయ్య, దేవర,సుధీర్,మదనపల్లి నియోజకవ్గ కార్యదర్శి మురళి మరియు జిల్లా నాయకత్వం పాల్గొన్నారు.



# చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు ఎంతో అమూల్యమైనవి

– వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ బృందం ప్రశంసలు





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవతా నగర్ నందుగల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ మదనపల్లి బృందం ఆదివారం సందర్శించింది.ముందుగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ఘనస్వాగతం పలికింది.సంస్థలో చిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవలను మరియు అవసరాలను వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి క్లుప్తంగా వివరించారు. అనంతరం వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ క్లస్టర్ హెచ్.డి భాస్కర్ కుమార్తె తేజస్విని పుట్టినరోజుని పురస్కరించుకొని చిన్నారులకు, వృద్ధులకు పోషక విలువలతో కూడిన అల్పాహారాన్ని అంద జేశారు. అదేవిధంగా భాస్కర్ వెరిటాస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా మేనేజర్ మస్తాన్ బృందం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని పిల్లలకు ఐదు, ఆరు,ఏడు తరగతులకు చెందినటువంటి చిన్నారులకు రూ.14 వేలు విలువగలపాఠ్యపుస్తకాలతోపాటు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఇద్దరు బాలికలకు రూ.2400 విలువ చేసే యూనిఫామ్స్ అందజేశారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ క్లస్టర్ హెచ్.డి భాస్కర్ మరియు ఏరియా మేనేజర్ మస్తాన్లను శాలువాతో సత్కరించి సంస్థ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, వృద్ధులు,సిబ్బంది వెరిటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ బృందం పాల్గొన్నారు.

# ఫౌజియా బేగంకి ఘన సన్మానం



**పీలేరు మేజర్న్యూస్ :** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పీలేరు మండల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అందరూ పాల్గొని మేడం ఫౌజియా బేగంకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి , ఉప విద్యా శాఖ అధికారి మదనపల్లి శ్రీ లోకేశ్వర్ రెడ్డి, పద్మావతమ్మ ఎంఈఓ 2 మరియు ప్రధానోపాధ్యాయులు తాటిపర్తి గంగాధర్ వేణుగోపాల్ రెడ్డి సురేంద్ర రెడ్డప్ప శోభ నాగరత్నమ్మ పార్వతమ్మ నటరాజ సావిత్రమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయునిలో రేణుక విజయ్ కుమారి లోకనాథ్ గంగయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** వైఎస్ఆర్సిపి ఒంటిమిట్టమండలమైనారిటీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఇంట్లో ఇటీవల జరిగిన కుమార్తె వివాహానికి హాజరు కాలేక పోవడంతో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి జాకీర్ హుస్సేన్ ఇంటి వద్దకు వెళ్లి నూతన వధూవరులను వారి కుటుంబాన్ని శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా ఆరోగ్యంగా సాగాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఇంటి వద్దకు వచ్చిన ఎమ్మెల్యే కి స్వాగతం పలుకుతూ బాణాసంచా పేల్చి పూలమాల వేసి దుశ్యాలతో సత్కరించి హర్షాతిరేకాలతో స్వాగతం పలికారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలిసి ఎమ్మెల్యే తో ఫోటోలు దిగారు అనంతరం కొద్దిసేపు వారితో ఎమ్మెల్యే ముచ్చటించడం జరిగింది ఈ సందర్భంగా మైనార్టీ నాయకుడు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వధూవరులను ఆశీర్వదించేందుకు మా ఇంటికి ఎమ్మెల్యే వచ్చి ఆశీర్వదించడం మాకు గర్వకారణం ఇది మా కుటుంబానికి ఎంతో గౌరవంగా ఉందిఅనిఅభిప్రాయపడ్డారుఈ కార్యక్రమం లోగ్రామ పెద్దలు ముస్లిం సోదరులు గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ కొండ మాస పల్లి సర్పంచ్శివనారాయణ రవి రెడ్డి,పాల్గొన్నారు.



# మానవసేవే మాధవసేవ – వికసిత ఫౌండేషన్



**రాజంపేట,మేజర్న్యూస్:** శరీరంలోని అవయవాలను కోల్పోయిన వారు జీవితం మీద ఆశ కోల్పోకుండా స్వయం సమర్థులుగా జీవించాలని ముఖ్యఅతిథిగా విచ్చసిన రాజంపేట ఎంఈఓ దాసరి సుబ్బ రాయుడు అన్నారు. రాజంపేట స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు చేతన ఫౌండేషన్ సహకారంతో వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృతిమ కాళ్ల కొలతల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎంతోమంది వికలాంగులకి ఈ కృత్రిమ కాళ్ళు ద్వారా వారి అవసరాలను తీర్చుకునే విధంగా ఉపయోగపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా పాల్గొన్న చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంపై ప్రతి ఒక్కరూ ఉక్కు పాదం మోపాలనితాముచేతనఫౌండేషన్ఆధ్వర్యంలో 5000 మందికి కృత్రిమ కాళ్ళు, 2000 ట్రైస్ సైకిళ్ళు, 2000 వీల్ చైర్లు అందజేశామని సంస్థ కార్యక్రమాలగురించివివరించారు.కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మీదేవి, సుబ్బయ్య, అశోక్, విశ్వప్రసాద్, అమ్మహెల్పింగ్హాండ్స్ ప్రభాకర్, జనని సేవా సంస్థ మస్తాన్ డిసేబుల్ కమిటీ మెంబర్స్ అబ్దుల్ ఖాదర్, సుబ్బా నర్సారెడ్డి పాల్గొన్నారు.




# బీసీల అభివృద్ధి,సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నాం





### ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి – బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** నియోజకవర్గంలోని బీసీల సంక్షేమం,అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఆదివారం బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్, విజయ భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు, జనసేన నాయకులు జంగాల శివరాం రాయల్,చేనేత విభాగం నాయకులు పురుం సహదేవ,నాగినేని గోవిందు, సి.రామలింగయ్య,చిన్నరెడ్డెప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షులు షబ్బీర్, రామాంజనేయులు, రామకృష్ణ, శీను, కరామత్ బాషా,సూరిబాబు, సి.చంద్రయ్య, నరసింహులు, బాలసుబ్రమణ్యం,రాజశేఖర్,వై.వి.శేఖర్ నాయుడు, లక్ష్మీనారాయణ,బత్తుల లక్ష్మీపతి,మేస్త్రి శ్రీనివాసులు, మహమ్మద్ అలీ,ఈశ్వరమ్మ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ బీసీలు ప్రస్తుతం అన్నిరంగాల్లో ముందుంజ వేస్తున్నారని ప్రశంసించారు. బీసీలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని కొనియాడారు.అదేవిధంగా మంత్రిమండలిలో చోటుతో పాటు ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు కేటాయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.ప్రస్తుతం రాజకీయల్లో బీసీలు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు.అర్హులైన బీసీలందరికీ ఇంటి పట్టాలు,సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు కేటాయిస్తామన్నారు.బీసీల ఐక్యతకు బోడెం రాజశేఖర్ కృషిని ఆయన ప్రశంసించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ బీసీలను కలిసికట్టుగా ముందుకు నడిపించడంలో బోడెం రాజశేఖర్ సఫలీకృతులయ్యారన్నారు.బీసీలంతాఏకతాటిపైనడిచి రాజ్యాధికారం సాకారం చేసుకోవాలన్నారు.బీసీల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుంద న్నారు.విజయ భారతిపాఠశాలకరస్పాండెంట్డాక్టర్ఎన్.సేతు మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా బీసీలకు సముచిస్థానం కల్పిస్తున్నారన్నారు.అటువంటి నాయకుడు ఎమ్మెల్యేగా ఉండడం సంతోషకరమన్నారు. అనంతరం బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ బీసీల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు,బీసీ కుల బాంధవులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. భవిష్యత్తులో బీసీల శ్రేయస్సు నిర్విరామ కృషిచేస్తామని స్పష్టం చేశారు.అంతకుముందు బీసీ నాయకులతో కలిసి మదనపల్లి టమోటా మార్కెట్ యార్డ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రీకృష్ణ కళ్యాణ మండపం వరకు పాదయాత్ర నిర్వహించారు.



# మహాటీవీ కార్యాలయంపై దాడి చేయటం దారుణం



**రాజంపేట,మేజర్ న్యూస్ :** మహా టీవీ కార్యాలయం పై టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు దాడి చేయడం హేయమైన చర్య అని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అత్తిగారి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తున్న పత్రిక కార్యాలయాలపై ఇలాంటి దాడులు చేయడం సరికాదన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న ఎలక్ట్రాన్ మీడియా, ప్రింట్ మీడియాల స్వేచ్ఛను హరించిన వారు అవుతామన్నారు.టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మంది రౌడీలు కార్యాలయం పై రాళ్లు కట్టెలతో కార్యాల యంలోని కంప్యూటర్లు, అద్దాలు, కార్లపై విశిక్షణారహితంగా దాడి చేశారన్నారు. ఇలాంటిదాడుల వలన ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని ఆయన తెలిపారు.పత్రికల్లోవస్తున్నకథనాలుసరికానప్పుడువాటిపై చట్టపరమైన చర్యలు చేపట్టవచ్చున్నారు. కావున పత్రికా రంగంపై ఇలాంటి దాడులుజరగకూడదనిఆయన తెలిపారు.జనసేన పార్టీ నేతలు రాయలసీమ కన్వీనర్జోగినేనిమనీ, కడప రమణ, కేవిస్ నరసింహ, మాజీ సర్పంచ్ ఎమ్మెల్ నర్సయ్య, కొరముట్ల హరి, అబ్బిగారి గోపాల్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన లక్ష్మీ ప్రసాద్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు రవికుమార్ పదవివిరమణ కార్యక్రమం ఆదివారం నాడు జరిగింది. ఈకార్యక్రమానికి ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ కడపకు విచ్చేశారు. కడపకువిచ్చేసినశుభతరుణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్సూర్యనారాయణను అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రాయ చోటి తాలూకాప్రెసిడెంట్ సాయి కుమార్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రాజా ఇతర సభ్యులు కలిసి దుశాలవతో సన్మానించడం జరిగింది.

# వైసిపి నాయకులు,కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

– నియోజకవర్గం సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** నాయకులు,కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వైయస్సార్సీపి మదనపల్లె నియోజకవర్గంసమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం చేశారు. ఆదివారం నిమ్మనపల్లె మండలం (గారబురుజు) రాచవేటివారిపల్లిలో వైసిపి నాయకులు ప్రతాప్ కుమార్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి,శేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నూతన గృహప్రవేశం కార్యక్రమానికి నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు.ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలోఆయనపాల్గొన్నారు.పెద్ద సంఖ్యలో హజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పేరు,పేరున నిస్సార్ అహ మ్మద్ పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు,కార్యకర్తలతో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో నెలకొన్న అభిప్రాయంఏమిటోఅడిగితెలుసుకున్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల తీరు,ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల తీరు ఎలా వుందో ప్రజలు ఏమి అనుకుంటున్నారో నాయకులు నిస్సార్ అహమ్మద్కు తెలిపారు. ఈకార్యక్రమంలోనిమ్మనపల్లెకన్వీనర్శ్రీనివాసు లురెడ్డి ,ఆర్. ఐరమణారెడ్డిజడ్పీటీసీ,నిమ్మనపల్లెమాజీసర్పంచ్ నాగరాజ్, రాచవేటి వారిపల్లె,బాబురెడ్డి,శ్రీనివాసులురెడ్డి,రామకృష్ణారెడ్డి,షావల్లి, మహేష్ కొత్తపల్లె,రమణయ్య ఏ. ఈ. ఈ (రిటైర్డ్),బషీర్ అలీ,రమణారెడ్డి, సాదిక్, జబీవుల్లా,యాసిన్,అబ్దుల్లావైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజే వైద్యశాలలో 104 మందికి ఉచిత వైద్య పరీక్షలు




**పీలేరు మేజర్న్యూస్ :** పీలేరులోని పంచాయతీ కార్యాలయం ఎదుట మల్లెల వారి వీధిలో ఉన్న ఏజే వైద్యశాలలో 14 మందికి ఆదివారంఉచితంగావైద్య పరీక్షలను ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ కే అలీమ్, డాక్టర్ డి జెన్నీఫర్నిర్వహించిఉచితమందులను పంపిణీ చేశారు. కీళ్ల నొప్పులు నడుము నొప్పులు షుగర్,బిపి,అస్తమా, రక్తహీనత, గుండెనొప్పి, విష జ్వరాలు ఉన్న రోగులు పరీక్షచేయి ంచుకున్నారు.కాగాఈకార్యక్రమంలోమే మునైతం సమాజంకోసం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు షైక్ షాహింషా వైస్ ప్రెసిడెంట్ హసన్ భాష, సెక్రటరీ మోదిన్ భాష బుజ్జు, జాయింట్ సెక్రటరీ కలకడ బాబు, ట్రెజరర్ షాజహాన్, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్, ప్రోగ్రాం ఇన్చార్జ్ ఆదిల్, జిల్లా ఇంచార్జ్ పటాన్ సయ్యద్, ఆఫీస్ ఇంచార్జ్ జావిద్, వాలంటరీ ఇంచార్జ్ సుహెల్, పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986/87 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలోను, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో స్థిరపడిన వారు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఒకే చోట కలుసుకుని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు. ఆనాటి మరపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సాయం చేస్తామని వారు తెలిపారు. దాదాపు 38 ఏళ్ళ తరువాత ఈ ఆత్మీయ సమ్మేళనం వారంతా ఏర్పాటుచేసుకున్నారు.అదేచదువులమ్మఒడిలోనేడు గుర్తుకొస్తున్నాయి...అంటూ ఆనంద భాష్పాలతో వారి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. క్లాస్ మేట్స్, బెంచ్మేట్స్తో ఆత్మీయ ఆలింగనంతో ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.ఆనాటి పూర్వ ఉపాధ్యాయులు గురువులు చంద్రశేఖర్ రామకృష్ణంరాజు అటెండర్ హైదరవలిలను ఘనంగా సత్కరించారు.తమ పట్ల చూపిన అభిమానానికి ఆ పూర్వ విద్యార్థులు నమస్కార వదనంతో సంస్కారం మేళవించి ఘనంగా సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థులుమాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరచిపోకుండా వారిని గౌరవించడం మన బాధ్యతగా భావించి సత్కరించా మన్నారు..అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొనిసరదాగాగడిపారు.వివిధ రంగాలలో తమ స్నేహితులు మంచిహెూదాలో ఉండడం కొందరు స్వయం ఉపాధిలో మరికొందరు ప్రభుత్వ,ప్రైవేటుఉద్యోగాల్లోఉండడంఎంతోఆనందాన్ని ఇచ్చిందన్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు.గ్రూప్ ఫొటోలు దిగి కొంగొత్త జ్ఞాపకాలు పథిలం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులుగుత్తికొండ త్యాగరాజు, సివి రమణారెడ్డి, పివి రమణ, మంగరాజు,బాబు,ఏజీశ్రీనివాసులు,మిట్టీనరసింహులు, లక్ష్మన్న, సంధ్యారాణి, రెడ్డమ్మ, లక్ష్మీదేవి, ప్రమీల, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి చల్లగా చూడమ్మా

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో కొలువై ఉన్న దేవర రాయి నల్ల గం గమ్మ తల్లి ఆలయంలో ఆదివారం భక్తులు గంగమ్మ తల్లి చల్లంగా చూడమ్మా అంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయ అర్చ కులు అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించి అర్చనలు అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించు కుని మొక్కులు తీర్చుకున్నారు. మండల వాసులే కాకుండా ఇతర మండల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవడంతో ఆలయ పరిసర ప్రాంతాలు భక్తులతో నిండిపోయాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో కొండారెడ్డి తీర్థప్రసాదాలను అందజేశారు.



# బిసిల ఐక్యతతోనే బిసిల రాజ్యాధికారం సాధ్యం

**జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ పదవులు కేటాయించాలి - కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి**




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ ఆధ్వర్యం లో ఆదివారం బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం పాదయాత్రగా శ్రీకృష్ణ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మదనపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు,బీసీ నాయకులు అయినటువంటి షేక్ రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దాదాపు 240 బిసి కులాలకు చెందిన వారు అందరూ కులాన్ని వదలి బిసి కులంగా ఏకతాటిపైకి వచ్చి తమగళాన్ని వినిపిస్తే రాజ్యాధికారం దాసోహమవుతుం దని,బిసిల ఓట్లు కోసం నా బిసి అనే రాజకీయ పార్టీలు బిసిలు ఐక్యతగా ఉంటే బిసిల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తుందన్నారు.ఎస్సీ,ఎస్టీ తరహాలోనే బిసిలకు ప్రత్యేక చట్టం తీసుకుని రావాలని,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గాల లాగానే బిసిలకు కూడా బీసీ రిజర్వేషన్ నియోజకవర్గాలను కేటాయించాలని అప్పుడే బీసీలకు రాజ్యాధికారం హక్కుగా పొందడానికి వీలవుతుందన్నారు. కావున పాలకులు ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు లాగానే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీసీల గొంతుకగా ఈరోజు మదనపల్లిలో బీసీ ఐక్యత సమావేశం నిలుస్తుందన్నారు. అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీ వర్గాలకు విద్యలో కానీ ఉద్యోగాలలో కానీ,రాజకీయాలలో కానీ ఉపాధి అవకాశాలలో కానీ జనాభా దామాషా ప్రకారం ప్రాధాన్యతను ప్రస్తుత ప్రభుత్వం కల్పించాలని కోరారు.ప్రతి మండల, గ్రామ పంచాయతీ కేంద్రాలలో బిసిల కోసం ప్రత్యేక బీసీ కాలనీలు ఏర్పాటు చేయాలని,బిసిలకు శ్మశాన వాటికలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పించడం, నీరు,నీడ, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలన్నారు.బీసీ కులాల నుండి వచ్చిన రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాలు విడనాడి జాతి కోసం నిలబడి నప్పుడే బీసీలకు నిజమైన న్యాయం జరుగుతుందని,ఆలా కాకుండా ఎవరైతే బీసీ నాయకులు ఉంటారో వారిని ఆదిలోనే ఆర్థికంగానో,ఇతర ప్రయోజనాలతో ప్రలోభపెట్టి వారిని ఆదిలోనే తుంచి వేయడం మనం చూస్తున్నామన్నారు.బిసిల ఐక్యత కోసం పాటుపడే వారికి మనం మద్దతు ఇవ్వాలని,ప్రతి బీసీ మేల్కోవాలి అప్పుడే నిజమెంటో ప్రతి ఒక్కరు గ్రహించగలు గుతారన్నారు.ముఖ్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేపట్టి కులాల,వర్గాల వారీగా జనాభా లెక్కలు తేల్చితేనే బీసీ వర్గాలు ఎంతమంది ఉన్నారరో,మనకు ఎంత పర్సంటేజ్ హక్కు ఉండాలనేది అందరికీ తెలుస్తుం దన్నారు.తద్వారారాజ్యాధికారందిశగాఅడుగులు వేయడానికిబీసీలకుఅవకాశంకలుగుతుందనన్నారు. బీసీనాయకులతోపాటుకాంగ్రెస్ నాయకులు ఈశ్వరమ్మ, నాగరాజు, పాలేటి, మహబూబ్,మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో నెమలి మృతి



**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణం రైల్వే స్టేషన్ సమీపంలోకి వచ్చిన నెమలిని కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో మృతి చెందిన నెమలి కళేబరంను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసు కున్నారు. పశు సంవర్ధక శాఖ అధికారి పంచనామా నిర్వహించారు. తరచు దాహార్తితో నెమళ్ళు, జింకలు,దుప్పులు తదితర వన్య మృగాలు, పక్షులు జనావాసాల మధ్యకు వచ్చి మృతి చెందుతున్నాయి. అటవీ ప్రాంతంలో జంతువులకు పశుపక్షాదులకు నీటి కుంటలను ఏర్పాటు చేసి తరచూ వాటిని నీటితో నింపాలని పలువురు కోరుతున్నారు.

# యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ఇది కేవలం ఒక నినాదమే కాదు, "వసుధైక కుటుంబం" అని మన్‌కి బాత్ 123 ఎపిసోడ్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలియ జేశారు. ఆదివారం రాజంపేటలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనసులో మాట కార్యక్రమం మన్‌కి బాత్ 123 ఎపిసోడ్‌నుస్థానికప్రజలతో కలిసి వీక్షించడం జరిగింది.ఈసందర్భంగాబిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అంతర్జాతీయయోగా దినోత్స వం సందర్భంగా ఈనెల 21న దేశవ్యాప్తంగా జరిగిన యోగా దినోత్సవం గురించి ఇవాళ 'మన్‌కీ బాత్'లో మాట్లాడిన గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ గురించి ప్రస్తావిం చారు. యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణలో3వేల మంది దివ్యాం గులు సమిష్టిగా యోగాచేసిప్రపంచానికి స్ఫూర్తిగా నిలవడాన్ని కొనియాడారు. ఇలాంటి స్ఫూర్తి నింపే గాథలను, వ్యక్తులను దేశ వా సులందరికీ పరిచయం చేస్తు న్నందుకు ప్రధానమంత్రికి, ఈఅద్భుతంలో భాగస్వామ్య మైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. బిజెపిఓబీసీమోర్చాఅధికారప్రతినిధి పొట్టపోగులఆదినారాయణ, సుబ్బ నరసింహులు, విజయ్‌కుమార్,శివకృష్ణ ,రమణ పాల్గొన్నారు



# రసాభాసాగా మారిన టిడిపి వార్డు కమిటీ ఎన్నికలు

**– వాయిదా వేసిన పరిశీలకులు సీతప్ప – బి.కొత్తకోటలో మరోసారి బట్టబయలైన విభేదాలు**




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం,టిడిపి వార్డు కమిటీ ఎన్నికలు రసాభాసాగా మారాయి.ఆదివారం పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న జామి షాది మహల్ ఆదివారం ఉదయం 11:30 గంటల నుండి 12:30 వరకు బి.కొత్తకోట టౌన్ వార్డుల కమిటీ ఎన్నికలు పట్టణ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడుగా వచ్చిన కె.సీతప్ప ఆధ్వర్యంలో మొదలయ్యాయి.ఈ కార్యక్రమానికి బి.కొత్తకోట టౌనుకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సుమారు 150 మంది హాజరయ్యారు.బీ.కొత్తకోట టౌన్ నందు ఉన్న 20 వార్డులకుగాను 12 వార్డుల కమిటీలను పరిశీలకుడు ఎవరెవరు పోటీ చేస్తున్నారు,మొదలైన వివరాలు వారికున్న మద్దతు వివరాలను నమోదు చేసుకున్నారు.కేవలం బి.కొత్తకోట పట్టణానికి సంబంధించి కమిటీ ఎన్నికలు జరుగుతుంటే పీటీఎం మండలం,రాపూరి వాండ్లపల్లికి చెందిన పి.ప్రతాపరెడ్డి షాది మహల్ వద్దకు వచ్చి,ఇక్కడ మేము చెప్పినట్లే జరగాలని,మేము ఎన్నుకున్న వారిని కమిటీ ఆమోదించాలని హుకుం జారీ చేశారు.అందుకు పరిశీలకుడు ఆయన సీతప్ప ఒప్పుకోకపోవడం ,బి.కొత్తకోట టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించడంతో కమిటీల ఎన్నికలు వాయిదా పడ్డాయి.అలాగే ఇక్కడ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కమిటీలు నిర్వహిస్తుంటే వాయిదా వేయాలని ఉద్దేశంతోనే పక్క మండలాల వాళ్లు వచ్చి జరగకుండా చేశారని కొందరు ఆరోపించారు. ఇది ఒకానొక సమయంలో ఇరు వర్గీయుల మధ్య ఘర్షణకు దారి తీసింది.ఇది ఏ వర్గానికి చెందిన వాళ్లు కాకుండా సీనియర్ నాయకులు ఎంతో హుందాగా వ్యవహరించి తీవ్ర ఘర్షణకు దారితీకుండా టిడిపి సీనియర్ నాయకులు బంగారు వెంకటరమణ, కుడుము శ్రీనివాసులు,నారాయణస్వామి రెడ్డి ఎంతో చాకచక్యంగా వ్యవహరించి పరిస్థితిని అదుపు చేశారు.అనంతరం ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి వర్గానికి చెందినవారు అక్కడి నుండి వెళ్లిపోయారు. సీనియర్‌నాయకులు,కార్యక్రమానికివిచ్చేసినవారికి,టిడిపి కార్యకర్తలకు కుడుము శ్రీనివాసులు భోజన వసతి కల్పించారు. ఇప్పటికైనా నియోజవర్గంలో జరుగుతున్న విషయాన్ని రాష్ట్ర అధినాయకత్వం ప్రత్యేక దృష్టి సారించి,తంబళ్లపల్లి సీనియర్ నాయకులు,క్యాడరును కాపాడుకోవాలని పలువురు టిడిపి నాయకులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు హుస్సేన్,బావగారిపల్లి మనోహర్ నాయుడు,కరెంటు మురళి,కుడుము శరత్, మాజీ ఉప సర్పంచ్ షమీవుల్లా, ఆలేటిపల్లి శ్రీనాథ్, శిల్పా అంజి, సోము, వెంకటేష్ (బండ),టైలర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో డిగ్రీ విద్యార్థులకు ఇటీవల యోగివేమన యూనివర్సిటీలో డిగ్రీ విద్యార్థులకు సెమిస్టర్ లలో విడుదల చేసిన 2,4 సెమిస్టర్ ఫలితాలలో రైల్వే కోడూరుకు చెందిన శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులైన 4వ బి యస్ సి బాటనీ హానర్స్ నందు ఎస్ సల్మాన్ 9.85,4వ బియస్‌సి హానర్స్ కంప్యూటర్ నందు యన్ రాజేశ్వరి 9.70,4వ బికాం కంప్యూటర్స్ నందు శ్రీ వైష్ణవి 9.50 రెండవ సెమిస్టర్ బీకాం కంప్యూటర్స్ హానర్స్ నందు కే మన్మథ 9.75, ఎస్ ఏ సాజియా, పి జస్వంత్ 9.50, రెండవ సెమిస్టర్ బి యస్ సి కంప్యూటర్స్ హానర్స్ నందు , బి వర్షిణి, కె అక్షయ, యస్ ఆయేషా,9.75,2వ సెమిస్టర్ బియస్‌సి బాటనీ హానర్స్ నందు యస్ జాస్మిన్ 9.50 సాధించారని,9.0 జిపిఎ పైన చక్కటి మార్కులు సాధించి మా కళాశాలకుపేరుప్రఖ్యాతులుసాధించినఆణి ముత్యాలు అని ప్రిన్స్ పాల్ ముత్యాల పెంచలయ్య వారిని అభినందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పి శ్రీనివాసులు ఎస్‌యన్ శ్రీనివాసులు , కంచి రాజు చెంగల్ రాజు, యు అనితా తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జిపిఏ గ్రేడులలో తమ కళాశాల విద్యార్థులు సొంతం చేసుకోవాలని, చేసుకుంటారని కూడా ముత్యాల పెంచలయ్య ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

## లబ్ధిదారుల ఇంటికే వెళ్లి చెక్కులు అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చెందిన పలు గ్రామాలలో అనారోగ్యంనుండికోలుకున్నా కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.12,40,050/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి గ్రామాలలో పర్యటించి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూఅనారోగ్యానికి గురై ఆర్థికంగా ప్రభుత్వం నుండి సహాయం అందించడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనేక పేద కుటుంబాలకు ప్రాణాధారమైన ఆర్థిక సహాయం అందుతుంది. అని పేర్కొన్నారు. ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూఇలాంటి పథకాల వల్ల పేదవారి ముఖాల్లో వెలుగు కనిపిస్తుంది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఆకేపాటి ప్రతాపరెడ్డి, నాగవరం గ్రామ ప్రజలు కుటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న స్కార్పియో : తండ్రి ,కూతురు మృతి








**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట బైపాస్ రోడ్డులో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో కొర్లకుంట నుంచి వస్తున్న స్కార్పియో రాజంపేట నుంచి పుల్లంపేటకు వెళ్తున్న బైక్ ను ఢీ కొన్నాయి.బైక్‌పై తండ్రి కొడుకు, కూతురు ఉన్నారు. కూతురు బి స్నేహ (18) ఘటనస్థలిలో దుర్మరణం పాలయ్యారు. బి సుబ్బా రెడ్డి (45) తనకు బలమైన గాయం కావడంతోప్రధమచికిత్సఅనంతరం తిరుపతికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మంణించాడు జరిగింది. సుబ్బారెడ్డి రెండు రోజులు క్రితం కువైట్ నుంచి వచ్చినట్టు అతని బంధువులు తెలిపారు. కొడుకు బి యోగీశ్వర్ రెడ్డి (13)లకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్ ఆస్పత్రికి తరలించినట్టు సమాచారం. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### అర్జీలపై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి కమిటీలలో ప్రాధాన్యత

### - తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు




**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం ప్రాధాన్యత సంస్థాగత ఎన్నికల కమిటీలలో ప్రాధాన్యత కల్పిస్తామని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు పేర్కొన్నారు.ఆదివారం రామసముద్రం మండలంలో జరిగిన సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ మదనపల్లి నియోజక వర్గంలో త్వరలో జరగబోయే సంస్థాగత ఎన్నికల కమిటీల్లో పార్టీ కోసం కష్టపడిన ప్రతి టీడీపీ కార్యకర్తకి న్యాయం జరుగుతుందన్నారు.అంతే తప్పా కొత్తగా వచ్చిన వారికి,వేరే వారికి చోటు కల్పించే ప్రసక్తే లేదని,ఇందులో ఎటువంటి అపోహలు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితో సంస్థాగత ఎన్నికలలో సత్తాచాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామసముద్రం యూత్ కన్వీనర్ ప్రశాంత్ రెడ్డి,నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,హేమంత్ రెడ్డి,అమరనాథ్,అన్వర్ బాషా,సోమనాథ రెడ్డి,కృష్ణప్ప, గంగప్ప, మంజునాథ,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామచిలుక రూపం పోలి ఉన్న మామిడిపండు



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్:** పుటికి వారి పల్లి గ్రామంలోని అంగన్వాడి టీచర్ ఇంటిదగ్గర మామిడి చెట్టు రామచిలక రూపం కలిగి ఉండడంతో గ్రామ ప్రజలు విస్తుర పోయారు. సంవత్సరానికి ఒకసారి ఈ చెట్టు మీదికి మామిడికాయ తినడానికి అనేకమైన పక్షులువస్తుంటాయనిఅందులోనూఇక్కడికి రామచిలుకలుఎక్కువగావస్తుంటాయని అదే రూపం మామిడికాయ కలిగి ఉండడం ఎంతో విశేషమని ఆమెతెలిపారు.

# గంజాయి మత్తులో యువకుల వీరంగం

### - భయబ్రాంతులకు గురైన ప్రజలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్డులో పట్టపగలు వీరంగం సృష్టించి ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారు.ప్రధాన రహదారిపై ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం వచ్చేపోయే వారిని ఇబ్బందులకు గురి చేస్తూ వాహన రాకపోకలకు యువకులు ఆటంకం కలిగిస్తు న్నారు. వీరంగం సృష్టించినవారు బీహార్ నుంచి వలస వచ్చిన కార్మికులని స్థానికులు తెలిపారు. సుమారు 45నిమిషాలపాటువీరంగం సృష్టించి ప్రజలకుఇబ్బందికలిగించారు.ఇటీవల యువ కుల గొడవలుశాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిధంగాఉన్నాయనివీరినిఅరికట్టకపోతే మరిన్నిఇటువంటిఘటనలుచూడాల్సి వస్తుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో వారాహి అమ్మవారి శ్రీమంతం కార్యక్రమం



**పీలేరు మేజర్ న్యూస్ :** వారాహి అమ్మవారి గుప్త నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పీలేరు బ్రాహ్మణ వీధిలోని శివాలయ ప్రధాన అర్చకులు విరూపాక్షం కుమారస్వామి ఇంటిలో ఆదివారం అమ్మవారి శ్రీమంతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీమంతం సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని వివిధ సుగంధ పుష్పాలు సుగంధ ద్రవ్యాలతో విశేషంగా అలంకరించి వివిధ రకాల పిండి వంటలను అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలకు తీర్థప్రసాదాలుఅందజేశారు.శ్రీమంతం కార్యక్రమంసందర్భంగాఅమ్మవారికి ముత్త యిదువుల ప్రార్ధన ప్రత్యేకంగా నిర్వహించారు.

## రాష్ట్ర టిడిపి పార్టీ కార్యాలయంలో జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెనియోజకవర్గ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి "సుపరి పాలనలో- తొలి అడుగు" కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ఇంటింటికీతీసుకెళ్లివిజయవంతం చేయాలని నేతలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలనుప్రజల్లోకి తీసుకెళ్లాల నికోరారు.ఎన్నికల్లో 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత పాలకులకు ఉన్న అహంకారం, వారి పని విధానం.అందుకేమనల్ని పెద్దఎత్తున ఆశీర్వదించారు.ఈగెలుపువెనుకకార్యకర్తల కష్టం చాలాఉంది. మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలోఉన్నట్లేవ్యవహరించాలి.ప్రజలకు అందుబాటులోఉండిసమస్యలపరిష్కారం కో సంకృషిచేయాలనినాయకులకు తెలియజేశారు

# పింఛన్... ఇంకెన్నాళ్లకో..?

▸ వితంతువుల ఎదురుచూపులు ▸ 2921 మంది లబ్దిదారులు ▸ నగదు పంపిణీలో జాప్యం



**వీరబల్లి, మేజర్‌న్యూస్** : భర్తలను కోల్పోయి ఆభరణ కరువైన వితంతువులకు. ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవాలనే ప్రభుత్వ లక్ష్యం పింఛన్ నగదు చెల్లింపులో జాస్యం విమర్శలకు దారికిస్తోంది. పింఛన్ దారుడైన భర్త చనిపోతే అతని భార్యకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిన విషయం తెలిసించే చేసే విషయంలో సంబంధిత అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయిపింఛన్ ఇంకెన్నాళ్లకో అసలేం జరిగిందంటే..: వీరబల్లి లో ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకం ద్వారా దరఖాస్తు చేసుకుని అర్హత కలిగిన వితంతు పింఛను లబ్దిదారులు 2921మంది పింఛన్ నగదు కోసం ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం వితంతువులకు నెలకు 4000 చొప్పున జూన్ 12 వతేదీ కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని నిర్ణయించింది.ఆ దిశగా ప్రభుత్వం ప్రకటనలు కూడా చేసింది. అయితే జూన్ 20 గడుస్తున్నా వితంతువులకు పింఛన్లు అందలేదని ఎదురు చూస్తున్నారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక 2023 నవంబర్ నుంచి వృద్ధాప్య ఫించన్ పొందుతూ భర్త మరణిస్తే ఆయా వితంతువుకు పింఛన్ అందించాలని మంత్రి వర్గం ఆమోదించింది. వితంతువులకు తక్షణం పింఛన్ అందించాలనే లక్ష్యంతోగ్రామ, వార్డు సచివాలయాలకు ప్రభుత్వం అర్హుల జాబితా అందించింది. అయితే వితంతు పింఛన్ల పంపిణీ యాగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ కార్యక్రమాల వల్ల అధికారులు, సిబ్బంది బిజీగా వున్న కారణంగా ఆగిందని సమాచారం. డిఆర్డీఏ అధికారులు స్పందించి పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదే విషయమై డిఆర్డీఏ ఎపిడి వివరణ కోరగా యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు బిజీగా ఉండడం వల్ల జూన్ 12న పంపిణీ చెయ్యాల్సిన వితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. త్వరలో ప్రభుత్వ ఆదేశాలతో పింఛన్లు అందించడం జరుగుతుందని వివరించారు.

# తంబళ్లపల్లె మండల అధ్యక్ష పదవి ఎంపిక పై కసరత్తు..

క్షేత్రస్థాయిలో పరిశీలకుల అభిప్రాయ సేకరణ. అధిష్టానం తుది నిర్ణయమే ఫైనల్

**తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవి ఎంపిక రసవత్తరంగా మారింది. అధ్యక్ష ఎంపికపై పార్టీ పరిశీలకులు మండలంలో క్షేత్రస్థాయిలో టిడిపి నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ పూర్తయి తుది నివేదికలు అధిష్టానం చెంతకు చేరాయి. మండల అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు పార్టీ అధిష్టానం తుది నిర్ణయమే శిరోధర్యమని వేచి చూస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో పరిశీలకులకు పాత, కొత్త నాయకుల అభిప్రాయాలు, విశ్లేషణలు, భేదాభిప్రాయాలు, పార్టీ కోసం పడిన కష్ట నష్టాలు వారి దృష్టికి వచ్చాయి. అయితే నేడు పరిస్థితులు వేరు వైకాపా తరపున బలమైన పెద్దిరెడ్డి కుటుంబం ఉండి గత నాయకుల వైఫల్యంతో టీడీపీ బలహీనపడింది. నేడు తంబళ్లపల్లె ఇంచార్జ్ జయ చంద్రారెడ్డి సారథ్యంలో తాను ఓటమి చెందినా తెలుగుదేశం పార్టీకి జీవం పోసి నియోజకవర్గంలోని నాయకులను కలుపుకుంటూ అందరిని ఒక తాటిపైకి తేవడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాడు. నేటి పార్టీ పరిస్థితులను ఎదుర్కోవడానికి మండల స్థాయి నాయకుడు ఆర్థిక, అంగబలంతో పాటు బలమైన వర్గం ఉంటేనే వైకాపాను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. మండల నాయకుడికి పోరాడే తత్వంతో పాటు కార్యకర్తలలో నమ్మకం, వారిని ఆదుకోవడంతో పాటు పార్టీ అధిష్టానం, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదేశాలు నిస్వార్థంగా పాటించే చురుకైన స్వభావం కలిగి ఉంటే వైకాపాను అలవోకగా ఎదుర్కోవచ్చు. నేడు అధికారం కూటమి చేతిలో ఉంది. బలమైన యువ నేత తంబళ్లపల్లె ఇంచార్జ్ జేసీఆర్ ఉన్న తరుణంలో మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి పాత, కొత్త కలయికతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేసి తంబళ్లపల్లె మండలానికి దీటైనా టిడిపి నాయకుడిని ఎన్నుకుంటారని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

# కట్టా రామాంజులు నాయుడుని పరామర్శించిన కస్తూరి

**రైల్వే కోడూర్,మేజర్ న్యూస్ :** మాజీ నెడ్ క్యాబ్ చైర్మన్ స్వర్గీయ కట్టా నారాయణయ్య నాయుడు సోదరుడు కట్టా రామాంజులు నాయుడు ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని వారి స్వగృహం నందు విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు. ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, తెలుగుదేశంపార్టీసీనియర్‌నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల లారీ సుబ్బరాయుడు , బాలు రామాంజులు నాయుడు, రాజంపేట పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు తేనేపల్లి చిన్న, బాలు ప్రభాకర్, కట్టా రాజయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



రామానుజుల నాయుడుని పరామర్శిస్తున్న కస్తూరి విశ్వనాథ నాయుడు, విశ్వేశ్వర నాయుడు

# టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్ :** మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన సమావేశానికి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. జూలై రెండవ తేదీన నుండి జరగబోయే ప్రజల్లోకి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న మెగా డీఎస్సీ, పింఛన్లు, ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ మరియు ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణించడం ఇంకా మరెన్నో పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని సూచనల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు టిడిపి ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రులకు ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, ఇన్చార్జిలకు, దిశా నిర్దేశం చేయడం జరిగినది.



# ఈ దారిలో వెళ్లాలంటే నరకమే

పట్టించుకోని అధికారులు ▸ ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దుద్యాల పంచాయతీ వడ్లపల్లి నుంచి కోటకాడపల్లికు వెళ్లే లింకు రహదారి పూర్తిగా కారు లేచిపోయి కంకర బయటపడింది ఎక్కడ చూసినా దారి మొత్తం మోకాటి లోతు గుంతలు పడడంతో ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయం స్థానిక గ్రామాల ప్రజలు పలుమార్లు సంబంధించిన అధికారులకు తెలియజేసిన ఎటువంటి ఫలితం లేదని వారు రాబోతున్నారు సంబేపల్లి నుంచి వడ్లపల్లి కు వెళ్లే రహదారి కూడా దారి మొత్తం తారు లేచిపోయి కంకర బయటపడడంతో గుంతలు ఏర్పడ్డాయి ఈ దారిలో రాయచోటి నుంచి వడ్ల పల్లెకు ఆర్టీసీ బస్సు తిరుగుతుంటుంది బస్సును నడపాలంటే ఇబ్బందులు పడుతున్నామని డ్రైవర్లు వాపోతున్నారు నిత్యం బస్సు మరమ్మతులకు గురవుతుందని చెబుతున్నారు ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి రహదారులను బాగు చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# మదర్ తెరిస్సా హ్యూమానిటీ అవార్డు గ్రహీత డాక్టర్ రేపన సుధాకర్



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం మాధురి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కస్పాండెంట్ డాక్టర్ రేపన సుధాకర్ కి మదర్ తెరిసా అవార్డు ప్రధానం చేసినట్టు మాధురి స్కూల్ యాజమాన్యం తెలియజేశారు. ఢిల్లీలోజరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మజీందర్ సింగ్ పాల్గొని అనేకమంది సంగీత కళాకారుల మధ్య సినీ ప్రముఖుల మధ్య అవార్డు ప్రధానం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందాల పోటీలు నిర్వహించడమే కాకుండా మదర్ తెరిస్సాఅవార్డుగ్రహీతలకుఅవార్డులను ప్రకటించడం జరిగింది. అంతర్జాతీయ పీఎస్ అంబాసిడర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు

**విలేఖరులు కావలెను**

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664